# పెద్ద కథ ప్రారంభం!



# పార్వతీ కళ్యాణం

## చిత్రపు హనుమంత రావ్

"పిల్ల పెళ్ళి కుదిరింది వదినగారూ....."

మీనాక్షి ముఖం ఇంత చేసుకుని సుగుణమ్మతో అంది.

"ఎంతటి శుభవార్త చెప్పేవమ్మా మీనా.... అబ్బాయి ఏం చదువుకున్నాడు?... ఎందులో పని...."

'మద్రాసు ఐ ఐ టి లో 'బి టెక్ పాసయ్యేడు వదినగారూ ఈ వూళ్ళోనే 'జూనియర్' ఇంజనీరు మరో రెండు మూడేళ్ళలో 'డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు' అవుతాట్ట '

'ఎందు కవదమ్మా ఇంజనీరింగు పాసయ్యేడంటివి.. అందులోనూ ఐ ఐ టి కట్నం ఏపాటి ఇస్తున్నారేవిటి? '

'వాళ్ళు కట్నం మాటెత్తలేదు వదినగారూ వాళ్ళకి పిల్ల నచ్చింది కుర్రాడికి యాభైవేలూ అరవై వేలూ ఇస్తామంటూ వస్తున్నారట మరి పిల్లనీ కొబ్బరి బొండాన్నీ ఇస్తామంటే ఏం బావుంటుంది చెప్పండి మధ్యవర్తి పాతిక వేలిస్తే బావుంటుందన్నాడు మరి వెనకాడలేదు బంగారం లాంటి సంబంధం . కుర్రాడి నెత్తిన బాధ్యతలు లేవు అక్కకి అయిదారేళ్ళ క్రితమే పెళ్ళయింది ఆ పిల్ల మొగుడికి జైపూర్‌లో ఉద్యోగం .. తమ్ముడు తల్లీ తండ్రీ దగ్గరే వుండి ఇంటర్ చదువుతున్నాడు తల్లి తండ్రీ తణుకులోనే ఉంటారు ఆ వూళ్ళో ఇల్లుంది పొలమూ పుట్రా ఉన్నాయి '

'బావుందమ్మా బావుంది అదృష్టమంటే పిల్లదే అత్తా, మామా తణుకులో ఉంటారంటివి ఆడబడుచు ఎక్కడో జైపూర్‌లో ఉంటుందంటివి అత్త పోరూ ఉండదు ఆడబడుచు పోరూ ఉండదు



'అందుకే కదండీ వదినగారూ. పాతిక వేలైనా వెనుకాడలేదు.. పిల్లకి ఏ పోరూ ఉండదు... అప్పో సప్పో చేసి శుభకార్యం అయిందన్పిస్తే పిల్ల గురించి ఏ చింతా ఉండదు ..'

'పిల్లాడికి ఏ వూర్లో ఉద్యోగం ...'

'ఈవూళ్లోనే వదినగారూ. . ఛీఫ్ ఇంజనీరు ఆఫీసులో పని '

'బావుందమ్మా... బావుంది .. పిల్ల మరో వూరు వెళ్లి పోతుందన్న బెంగా లేదు పిల్ల కళ్లెదుటే ఉంటుంది .'

'దాన్ని చూడాలన్పిస్తే – బస్సెక్కే నంటే పావుగంటలో దాని దగ్గర ఉంటాను అన్నివిధాలా బావుందనేకద పాతిక వేలన్నా వెనుకాడలేదు '

'పిల్ల అదృష్ట వంతురాలమ్మా మీనా '

'పిల్లడు బుద్ధిమంతుడు వదినగారూ... తాగుడూ పేకాటా గుఱ్రప్పందేలూ లేవు ఎప్పుడేనా ఓ సిగరెట్టు ముక్క తగలేస్తాడట

"ఈ రోజుల్లో సిగరెట్టు ముక్క తగలెయ్యని వాడెవడమ్మా అదీ ఎప్పుడేనా అంటివి . తాగుడు వుందంటే ఇల్లూ వళ్లూ గుల్ల గుఱ్రప్పందాలూ పేకాటా వుంటే ఇల్లు గుల్ల . "

ఆ సిగరెట్టు కూడా పొద్దున్న భోజనం చేసేక ఒకటీ, రాత్రి బోజనం చేసేక ఒకటీ కాలుస్తాడట ..."

'మరింకేం అయినా ఆడది తల్చుకోవాలే గాని మగాడిచేత ఏ పనైనా చేయించ గలదు మన పిల్ల తెలివి తక్కువదా? అది తల్చుకుంటే ఆ రెండు సిగరెట్లూ కూడా మానిపించదూ?

మీనాక్షి ముప్ఫయ్ రెండు పళ్లూ కన్పించేట్టు నవ్వింది

'మీరు చెప్పింది నిజం వదిన గారూ అంతెందుకు మీ తమ్ముడు పెళ్లి నాటికి రోజుకి నాలుగైదు ప్యాకెట్ల సిగరెట్లు తగలేసేవారు నేను కాపురానికి వచ్చేక నెల తిరిగిందో లేదో ఆయన చేత సిగరెట్లకి స్వస్తి చెప్పించేను

"పిల్ల అదృష్టవంతురాలు దాన్ని చూసినప్పుడల్లా నాకు అన్పించేది– మొగలిపూవు లాంటి మొగుడొస్తాడని అయినా పిల్ల కేం తక్కువ చదువు సంధ్యలున్నాయి గుణవంతురాలు. ఇక అందం– చిదిమి దీపం పెట్టుకోవచ్చు

అంతా మి పెద్దల ఆశీర్వచనం వదినగారూ '

'మాదేముందమ్మా అంతా బ్రహ్మరాత దాని నుదుటమంచి మొగుడ్ని రాసేడు పెళ్ళి కాస్త ఆలస్యమైతేనేం మంచి సంబంధం కుదిరింది .."

"అదేమిటి వదినగారూ దాని పెళ్లి ఆలస్య మంటారేమిటి? మీ రోజుల్లో ఏడేళ్లకే పెళ్లి చేసేవారు మా రోజులొచ్చే సరికి పిల్ల పెద్దమనిషైతే చాలు పెళ్లి చేసేసేవారు నాకు పన్నెండేళ్లకి పెళ్లయింది పదమూడేళ్లకి రవిగాడు పుట్టేసేడు. మరో ఏడాదికి కృష్ణగాడు పుట్టేసేడు పదహారు నిండేసరికి పిల్లది పుట్టేసింది .. నాకు ఇరవై రెండేళ్ల కొడుకున్నాడంటే ఎవరైనా నమ్ముతారా? ముగ్గురు పిల్లల తల్లినంటే నమ్ముతారా?"

సుగుణమ్మ తెల్లముఖం వేసి మీనాక్షి వైపు చూసింది. 'మీరు నాకన్నా ఏడాది పెద్ద అక్కయ్యగారూ" అంటాడు రామచంద్రమూర్తి

తనవయసు నలభైయ్యారేళ్ళు ఆ లెఖ్ఖన మూర్తి వయసునలభై అయిదు. మీనాక్షి వయసు ఎంతయి వుండాలి? "రెండో పెళ్ళి వాడికిచ్చేరు నిన్ను?" అందామనుకుంది "ఎందుకులే" అని వూరుకుని, అంది'

"అవునమ్మా నువ్వు ముగ్గురు పిల్లల తల్లిలా



## "చెప్పగలరా?"

వందలాదిమంది ఈ దృశ్యం ఎప్పటిదో? ఏ సందర్భంలో నిదో చెప్పటానికి ప్రయత్నిస్తూ జవాబులు వ్రాసారు. కొందరు "తాతమ్మకల" చిత్రం అవార్డు పొందిన శుభ సమయంలో నిదంటూ, మరికొందరు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా షీల్డు అందిస్తున్నప్పటి దృశ్య మంటూ పలు రకాలుగా వ్రాశారు. కాని సరైన సమాధానం ఎవ్వరు యివ్వలేకపోయారు.

## సరైన జవాబు

రాష్ట్ర అవార్డు పొందిన ఎన్. టి. ఆర్. చిత్రం "కోడలు దిద్దిన కాపురం". అవార్డునందిస్తున్నది అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు. అందు కుంటున్నది అప్పటి హీరో, నిర్మాత శ్రీ నందమూరి తారక రామారావు (1974).

సం.

ఉండవు... పాతికేళ్ల పడుచు పిల్లలా ఉంటావు...."

"అంచేత వదినగారూ... ఈ రోజుల్లో అది చిన్న పిల్ల కిందే లెఖ్ఖ... దానికి మొన్ననేగా పందొమ్మిది నిండేయి ."

సుగుణమ్మ తెల్లబోయి.

"ఇంతకీ పెళ్లెవరికి?... " అంది.

"భలే వారే వదినగారూ నా కెంతమంది కూతుళ్ళున్నారు.... సుధ ఒక్కర్తేగా...."

సుగుణమ్మ గాఢంగా నిట్టూర్చింది.

"అలాగామ్మా .. నేనింకా పార్వతి పెళ్లనుకున్నాను.. ఇంట్లో ముప్పయ్యేళ్లొస్తున్న పిల్ల పెళ్లి కుండగా, పంధొమ్మిదేళ్ల సుధ పెళ్లని ఎలా అనుకుంటాను చెప్పు? ఆడపిల్లకి పెళ్లి కాకుండా తల్లీ తండ్రీ పోవడమంత దురదృష్టం మరోటి ఉండదు.... పాపం పార్వతి దురదృష్ట వంతురాలు... తల్లీ తండ్రీ లేకపోయిరి .. ఆడపిల్ల పెళ్లి విషయంలో తల్లి తండ్రుల కుండే శ్రద్ధ అన్నా వదినల కెందుకుంటుంది చెప్పు?. ఇంట్లో చాకిరీకి, డబ్బు సంపాదనకీ పనికొస్తుంది "

సుగుణమ్మ లోపలొకటుంచుకుని పైకొకటి మాట్లాడే మనిషికాదు మనసులో వున్నది నిర్మొహమాటంగా కుండ బద్దలు కొట్టినట్టు మొహం మీద అనేస్తుంది' ఎదుటివాళ్ళు ఏమైనా అనుకుంటారేమోనని ఆలోచించదు సుగుణమ్మ మాటలు మీనాక్షికి ఈటిల్లా తగిలేయి

సుగుణమ్మని దెబ్బ తీయాలనుకుంది

వదినగారూ పక్క వీధిలో రెండు గదుల వాటా ఆరొందల కిచ్చేరట ఆ గదులు రెండూ కలిపితే మీ ముందు గదంత ఉండవు "

సుగుణమ్మ మాటలకి తడుముకోలేదు

"నువ్వు ఆ పక్క వీదిలో వాటా గురించి చెప్పేవు ఈ పక్క వీధిలో మూడు గదుల వాటా ఖాళీ అయిందట అద్దె మూడొందలేనట పైగా బోరింగు వుందిట నీళ్ల కోసం పడిగాపులు పడే అవస్థ ఉండదు మీరు మావల్ల వచ్చే రెండొందలు పోగొట్టుకోవడ మెందుకు?

మీ అన్నయ్య గారికి చెబుతాను ఆ మూడుగదుల వాటా మాట్లాడమని.. మకూ వంద కలిసొస్తుంది, పైగా మరో గదీ వస్తుంది.. .'

మీనాక్షి అవాక్కయి పోయింది కొద్ది నిముషాలు నోటంట మాటలేదు చివరకు సంబాళించుకుని అంది

"అంత మాటనకండి వదినగారూ తల్లీ తోడూ లాంటివారు మిమ్మల్నెప్పుడూ అద్దెకుంటున్న వాళ్లలా అనుకోలేదు సుధకీ పార్వతికీ మీరంటే ప్రాణం ఆ పక్క వీధివాళ్ల అత్యాశ గురించి చెప్పేనంతే ..

"ఎవరో తరుముకొస్తున్నట్టు' మీనాక్షి లోపలికి వెళ్లిపోయింది

సుగుణమ్మ నీళ్ళు పట్టుకుంటూ పార్వతిని



## బాపు''రే!''

ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీ సత్యజిత్‌రేకు ఫ్రాన్సులో అత్యున్నత గౌరవ పురస్కారంగా భావించే "లీజియన్ డి ఆనర్'' అవార్డు లభించింది ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ మిట్టరాండ్ ఫిబ్రవరి 2వ తారీఖున కలకత్తాలో ఈఅవార్డును శ్రీ రేకు స్వయంగా అందజేసి వేనోళ్ల కొనియాడారు

పై సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవానికి నగరంలోని ప్రముఖులు హాజరయ్యారు

ఈ అవార్డు గెలుచుకున్న వారిలో సత్యజిత్‌రే మూడవవారు. గతంలో ''కూరో సవా'', ''ఆర్సన్‌వెల్స్''లు ఈ గౌరవ సత్కారం పొందారు

---

తలుచుకుని జాలి పడింది పాపం వెర్రిపిల్ల– ఈ మీనాక్షి ఎంతగా కాల్చుకు తింటున్నా నోరు మెదపదు ఇంటెడు చాకిరీ చేస్తుంది. ఉద్యోగం చేసి జీతం తెచ్చి వాళ్ల చేతుల్లో పోస్తుంది. ఈ. మీనాక్షి ఆ పిల్లకి పెళ్లి కానివ్వదు ఆ పిల్ల పెళ్లయితే రెండు విధాల నష్టం–

జీతం బత్తెం లేని పని మనిషుండదు, జీతం తెచ్చి ఇచ్చే మనిషుండదు' మీనాక్షి దృష్టిలో తన 'యింట్లో అద్దెకుంటున్న వాళ్లు తనకి అణిగిమణిగి ఉండాలి మాటకి మాట చెప్పడం నచ్చదు చాలాసార్లు వాళ్ల చేత ఇల్లు ఖాళీ చేయిద్దామనుకుంది రామచంద్రమూర్తి ఒప్పుకున్నాడు కాదు రంగనాథంగారూ, సుగుణమ్మా మర్యాదస్తులు హైదరాబాదులో నీటి ఎద్దడి తెలీంది కాదు ఇల్లు అద్దెకిస్తూ రంగనాథంగారితో అన్నాడు 'నీళ్లు ఓ గంట మాత్రమే వస్తాయి చెరో అరగంటా పట్టుకుంటే ఏ సమస్యా ఉండదు' అని అయితే ఆ నీళ్లు ఏ మధ్యాహ్నమో వస్తాయి ఆ సమయాన మగాళిద్దరూ ఇంట్లో ఉండరు ఆ వాటాలో సుగుణమ్మా ఈ వాటాలో మీనాక్షి, సుధా సుధ ఇలాంటి విషయాలు పట్టించుకోదు ఏ నవలో చదువుకుంటూ కూర్చుంటుంది అదిగాక మీనాక్షి సుధని పంపు దగ్గరకి రానివ్వదు అదయితే 'మీరు ముందు పట్టుకోండి అత్తయ్యగారూ' అంటుందేమోనని భయం' మరో అరగంటకి నీళ్లు వస్తాయనగా మీనాక్షి పంపు కింద బిందె పెడుతుంది ముప్పావు గంట సేపు నీళ్లు పడుతూనే ఉంటుంది మరో పావు గంట నీళ్లు పోతాయనగా 'మీరు పట్టుకోండి వదినగారూ ' అంటుంది సుగుణమ్మ ఘర్షణకి దిగదు ఇద్దరు మనుషులకి ఎన్ని నీళ్లు కావాలి? ఆవిడ పట్టుకుంటూంటే ఎంతో మేలు చేస్తున్నట్లు ముఖం పెడుతుంది!

మీనాక్షి వాలుకుర్చీలో వాలిందన్న మాటేగాని.. సుగుణమ్మ మాటలు మాటి మాటికీ గుర్తొస్తున్నాయి పార్వతి విషయం తనకెందుకు? పార్వతి ఇంటి చాకిరీ చేస్తే తనకెందుకు? జీతం తమకిస్తే తనకెందుకు? పార్వతి మీద తనకంత ప్రేమ ఒలికిపోతూంటే సంబంధం చూసి పెళ్లి చెయ్యొచ్చుగా? అదంతా పార్వతి మీద ప్రేమ కాదు! సుధకి మంచి సంబంధం కుదిరిందన్న అసూయ! సూటిగా చెప్పక, తనేదో పార్వతిని చిన్నచూపు చూస్తున్నట్లు మాట్లాడింది సుధ తనకేం పట్టనట్లు ఓ నవల పట్టుక్కూర్చుంది

సాయంత్రం పార్వతి వస్తూనే వదినగారి ముఖాన్ని చూసి–

'అదేవిటొదినా అలా వున్నావు? ముఖం పీక్కుపోయింది తలనొప్పిగాని రాలేదు కదా? ' అంది

'అవునే పార్వతీ మధ్యాహ్నం నుండీ ఒకటే తలనొప్పి ' అంది పార్వతి కాఫీ కలిపింది ఓ కప్పుతో వదినగారికి ఇచ్చింది అన్నయ్యకి ఫ్లాస్కులో పోసింది తనూ తీసుకుని అంది.

'వదినా మంచి సినిమా ఉంది . మన ముగ్గురికీ టిక్కెట్లు తెచ్చేను ' సుధ పెళ్లయ్యేక ఇక్కడుంటుందా దానికసలే సినిమా పిచ్చి వెడదామా వదినా? '

మేనత్త మాటలు చెవిన పడ్డమే తరువాయి, సుధ తయారు కావడాని కుపక్రమించింది

'మీ అన్నయ్య ఇంకా రాలేదు నేనెలా రాగలను? అయినా తలనొప్పిగా వుంది నా కోసం మీరిద్దరూ సినిమా మానుకోడమెందుకు? దానికసలే సినిమా పిచ్చి మీరిద్దరూ వెళ్లి రండి '

'కళ్లు మూసుకుని పడుకో వదినా తలనొప్పి అదే తగ్గిపోతుంది మేం తొమ్మిదికల్లా వచ్చేస్తాం వంట నేనొచ్చి చేస్తాను ' సుధ తయారై వచ్చింది

'పదత్తా ఇప్పటికే ఆలస్యమైంది సినిమా మొదలు పెట్టేస్తారు ' పార్వతి ఆదరాబాదరాగా తయారైంది వాళ్లిద్దరూ వెళ్లిపోయారు

రామచంద్రమూర్తి ఇంటికి రాగానే సుగుణమ్మ మాటలకి చిలువలూ పలువలూ అల్లి మరీ చెప్పింది మీనాక్షి భార్య చెప్పిందంతా ఓపిగ్గా విని రామచంద్రమూర్తి అన్నాడు

'సుగుణక్కయ్య అన్నదాంట్లో తప్పేమీ కన్పించడం లేదు మీనా . చనువు కొబట్టి ఉన్న మాటే అంది పార్వతికి పెళ్లి చెయ్యకుండా సుధకి చెయ్యడం తప్పే . మనం స్వార్థాన్నే చూసుకున్నాం. దాని పెళ్లి విషయం మనం ఎప్పుడూ పట్టించుకోలేదు ..'

'బావుంది మీరు చెప్పేది పార్వతికి ఎన్ని సంబంధాలు చూసేం . కుదిరేయి కాదు మరి. దాని పెళ్లి కోసం ఆగేమంటే సుధకి ముప్పయ్యేళ్లొస్తాయి '

'సుధకింకా పంధొమ్మిదేళ్లు దాని పెళ్లికి తొందరపడి పోయాం పార్వతి పెళ్లి విషయం ఆలోచించ నే లేదు పెళ్లి చేసి పంపాలన్న ఉద్దేశ్యం మనకి వుంటే దాని పెళ్లి ఎప్పుడో అయ్యేది దానికేం తక్కువ? ఇప్పుడంటే ముప్పయ్యేళ్లొస్తున్నాయి గాని అది బ్యాంకి ఉద్యోగంలో చేరే నాటికి దాని వయసు ఇరవయ్యేగా? ఈ పదేళ్లలో దానికి మనం చూసిన సంబంధాలు మూడంటే మూడు వాళ్లు ఒప్పుకున్నా నువ్వు పడనిచ్చేవుకాదు ఒకడు కట్నం అడిగేడన్నావు మరొకడు మనిషి బావుండడన్నావు . ఇంకొకడికి నలుగురు చెల్లెళ్లున్నారన్నావు '

'అవును అన్నాను ఎందుకన్నాను పార్వతి చదువుకుంది ఉద్యోగం చేసి సంపాదిస్తోంది ఇంకా కట్నం అడగడం ఎంత అన్యాయం? .. కుర్రాడు నల్లగా మద్ది మానులా ఉన్నాడు పార్వతి చక్కనిది ఆ కుర్రాడి కిస్తే పార్వతి కాకి ముక్కుకి దొండపండులా ఉండదా? దానికి ఈడూ జోడైన వాడితో పెళ్లి జరగాలనుకోవడం కూడా తప్పేనా? కుర్రాడికి నలుగురు చెల్లెళ్లున్నారని వద్దన్నాను.. ఒక ఆడబడుచు పోరే చాలు అలాంటిది నలుగురా డబడుచులా? ఆ నలుగురూ దాన్ని సుఖపడనిస్తారా? అది సుఖంగా వుండాలనుకోవడం కూడా తప్పేనా? ఎంతయినా నేను మరో అయ్య బిడ్డని '

మీనాక్షి కళ్లు తుడుచుకుంది రామచంద్రమూర్తి మరి నోరెత్తలేదు!

* * *

కూతురికి పెళ్లి కుదిరిందని మీనాక్షికి ఓ పక్క సంతోషం మరో పక్క ఇరుగు పొరుగుల ఎత్తిపొడుపుల్ని భరించలేకపోతోంది వాళ్లు సూటిగానే అనేస్తున్నారు 'పార్వతికి పెళ్లి చేసే ఉద్దేశ్యం లేదా?' అని

రామచంద్రమూర్తి ప్రాణ స్నేహితుడు గోపాల్రావు అతని మొహం మీదే దులిపేసేడు

'ఏరా చెల్లెలి పెళ్లి చెయ్యాల్సింది పోయి కూతురి పెళ్లి చేస్తున్నావు? అయినా సుధ పెళ్లికి తొందరేమొచ్చింది? దానికింకా పంధొమ్మిదేళ్లేగా? ముందు పార్వతి పెళ్లి చేసి, ఆ తర్వాత సుధ పెళ్లి

చెయ్యొచ్చుగా? అవున్నా కూతురి పెళ్ళి మీద వున్న ఆదుర్దా చెల్లెలి పెళ్ళి మీదెందుకుంటుందిరా? పైగా పార్వతి ఉద్యోగం చేస్తోంది... ఆ పిల్లకి పెళ్ళయిపోతే నీ కు ఇబ్బంది కూడా...'

రామచంద్రమూర్తి నీళ్ళు నములుతూ అన్నాడు.

పార్వతికి సంబంధాలు చూస్తూనే వున్నానురా. ఏదీ కుదరటంలేదు కుదరగానే చేసేస్తాను. ఇంక సుధ పెళ్ళి విషయం . దానికి నేను సంబంధాలు చూడలేదు. వాళ్ళే వచ్చి అడిగారు. కుర్రాడు ఇంజనీరు, బుద్ధిమంతుడు. పార్వతి పెళ్ళయేంతవరకూ వాళ్ళని ఆగమన్నాను ససేమిరా వీల్లేదన్నారు

గోపాలరావు నవ్వి. .

'కట్టుకథలు చెప్పటం నీ కు చేతగాదురా మూర్తీ. . నువ్వూ తణుకు వెళ్ళటం, వాళ్ళు వచ్చి పిల్లని చూసుకోవడం నాకు తెలీదనుకోకు. పార్వతి పెళ్ళి ఏదో కఠిన సమస్యలా మాట్లాడుతున్నావు. ఆ పిల్లకి ఏం తక్కువ? నువ్వు ఇస్తాననాలే గాని కళ్ళకద్దుకుని చేసుకుంటారు ఇది నీ కుటుంబ విషయమేననుకో. అయినా ప్రాణ స్నేహితుడివి కాబట్టి ఓ మాట చెప్పకుండా వుండలేను. ఇంటి ఆడబడుచుని ఉసురు పెట్టటం మంచిది కాదు తొందరలో పార్వతి పెళ్ళి చెయ్యి...' అన్నాడు

* * *

పెళ్ళికొడుకు తండ్రి పరంజ్యోతిగారు ఆయన సంతానమల్లా ఇద్దరు కొడుకులు, ఓ కూతురు. అందరిలోకీ పెద్దది శిరీష ఆ పిల్లకి అయిదారేళ్ళ క్రితమే పెళ్ళయింది భర్త ఉద్యోగ రీత్యా జైపూర్‌లో వుంటోంది ఆ తర్వాత పెళ్ళికొడుకు సురేంద్ర ఆఖరివాడు కార్తీక్ ఇంటర్ చదువుతున్నాడు

పరంజ్యోతి గార్కి ఆరుగురు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్ళు పెద్ద లిచ్చిన ఉమ్మడి ఆస్తి వుంది తణుకులో ఇల్లుంది ఆయన బి ఏ పాసయినా అందరిలోకి పెద్దవాడవటం వల్ల ఆస్తి బాధ్యత తానే తీసుకుని తణుకులో నే వుండిపోయారు ఆయన భార్య పద్మావతి అన్నగారన్నా, వదినగారన్నా తమ్ముళ్ళకీ చెల్లెళ్ళకీ ఎంతో గౌరవం ప్రతీ వేసవిలోనూ వాళ్ళందరూ తణుకు వస్తారు భూముల మీద వచ్చింది సరిసమానంగా పంచుతారు ఆయనిచ్చింది తీసుకోవడమే గాని తమ్ముళ్ళు మారు మాట్లాడరు చెల్లెళ్ళు ముగ్గురికీ ముద్దూ, ముచ్చటా తీరుస్తారు

పరంజ్యోతి గారి ఆఖరి తమ్ముడు రాజశేఖరం. అతను హైదరాబాదులో నే వుంటున్నాడు బ్యాంకిలో ఆఫీసరు మెహిదీపట్నంలో సొంత ఇల్లు కట్టుకున్నాడు సురేంద్ర అతనింట్లోనే వుంటున్నాడు

* * *

సుధ పెళ్ళి నాలుగు రోజుల్లోకి వచ్చేసింది పార్వతి సలహా ననుసరించి రామచంద్రమూర్తి 'కమ్యూనిటీ' హాల్ బుక్ చేశారు. భోజన ఫలహారాలకి 'కేటరింగ్' వాళ్ళకి ఆర్డరిచ్చేశారు. చెల్లెల్నీ, భార్యనీ, కూతుర్నీ తీసుకొని బజార్లకి వెళ్ళి పట్టు చీరెలూ వగైరా కొన్నారు సుధకి మేనత్త చెప్పిందే వేదం. సుధ పట్టు చీరెలు పార్వతే ఎంచింది.

మీనాక్షి మేనమామ సుందరం గారు భార్యా పిల్లలతో వచ్చారు ఆయన సంతానం నలుగురు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు. కూతుళ్ళు నలుగురూ ఇరవై పైబడ్డవాళ్ళే కొడుకులిద్దరూ కాలేజీలో చదువుతున్నారు. మేనమామ భార్యాపిల్లలతో వచ్చినందుకు మీనాక్షి ఎంతగానో సంతోషించింది

సుందరం గారి పెద్దకూతురు సువర్చల 'ఇంటర్' పాసవలేక చదువు మానేసింది మరో రెండు నెలల్లో ముప్పై నిండుతాయి. సుందరం గారు మేనకోడలుతో అన్నారు

"ఒసేవ్ మీనా... నేను కంటి నిండా నిద్రపోయి, కడుపునిండా తిని ఎంతో కాలమైందే అయినా తిండెలా సయిస్తుంది? నిద్రెలా పడుతుంది?'

త్వరలో!......
కొమ్మూరి
వేణుగోపాలరావు
......సీరియల్

'వంట్లో బావుండటం లేదా మావయ్యా..?'

ఆరోగ్యానికేమే, బాగానే వుంది బెంగే తల్లీ బెంగ'

' బెంగెందుకు మావయ్యా ?'

'గుండెలమీద నాలుగు కుంపట్లున్నాయి తల్లీ నువ్వూ, మీ ఆయనా నన్ను గట్టెక్కించాలే ఈ వూళ్ళో చాలా సంబంధాలున్నాయని రాసేవు. అందుకే నాలుగు రోజులు ముందుగానే వచ్చేశాం పెద్దదాని పెళ్ళి అయిందంటే సగం బరువు దిగినట్లే '

మీనాక్షి ఉత్తరాల ద్వారా మేనమామకి ఎలాంటి అభిప్రాయం కలుగజేసిందంటే – హైదరాబాదులో ముప్పై దాటిన పెళ్ళి కొడుకులు చాలామంది. ఉన్నారు అందులో చిక్కడపల్లిలోనైతే మరీనూ. చీమల పుట్టలో వెర్రిబాగుల వాళ్ళలా పేవ్‌మెంట్ల మీద తిరుగుతున్నారు. హోటల్ గడ్డి తిని తిని విసిగెత్తిపోయారు. ఎవరైనా పుణ్యాత్ముడు పిల్లనివ్వకపోతాడా అని ఎదురు చూస్తున్నారు సువర్చలకి వరుడు దొరుకుతాడన్న ఆశతో వచ్చారు సుందరంగారు. సువర్చలకి వరుడు దొరకటం పెద్ద సమస్య కాదన్నట్లు మీనాక్షి అంది.

'సువర్చలకేం మావయ్యా . లక్షణమైన పిల్ల దాని పెళ్ళి కోసం బెంగెందుకు? కళ్ళ కద్దుకుని చేసుకుంటారు ఈ వూళ్ళో బోల్డన్ని సంబంధాలున్నాయి. ఏదో ఒకటి కుదిర్చేద్దాం. '

సుంతరంగారి బెంగ ' చేత్తో తీసేసినట్లు పోయింది.

'దాని పెళ్ళి కుదిర్చేవంటే చచ్చి నీ కడుపున పుడతానే. .'

ఆ సాయంత్రానికి రామచంద్రమూర్తి పినతండ్రి శ్రీపతిగారూ ఆయన భార్యా వచ్చేశారు.

మీనాక్షి సువర్చల కోసం నాలుగు సంబంధాలు చెప్పింది. ఆ మరునాడే సుందరంగారూ, రామచంద్రమూర్తీ వెళ్ళి వాళ్ళను కలిసేరు పిల్లని చూసుకోవడానికి రమ్మన్నారు మొదట వచ్చి చూసిన అబ్బాయి ముప్పయిరెండేళ్ళవాడు ఏదో కంపెనీలో మంచి ఉద్యోగంలో ఉన్నాడు ఇంట్లో చురుగ్గా తిరుగుతున్న పార్వతి అతని కళ్ళబడింది సువర్చలని చూడటం మానేసి పార్వతిని గమనిస్తూ కూర్చుండిపోయాడు ఆ మరునాడు అతని అభిప్రాయం తెలుసుకోడానికి సుందరంగారూ మీనాక్షి వెళ్ళారు అతను పార్వతి గురించి వివరాలు అడిగేడు పార్వతినైతే చేసుకుంటానన్నాడు మీనాక్షి ముఖం వెలవెలబోయింది

'ఆ పిల్లకి మరో రెండేళ్ళ వరకూ పెళ్ళిచేసే ఉద్దేశం లేదు':

అతను నిరుత్సాహపడలేదు 'రెండేళ్ళు ఆగమంటే ఆగుతాను'

మీనాక్షికి అరికాలి మంట నెత్తికెక్కింది

'ఆ పిల్లకి దగ్గర సంబంధం వుంది అయినా నీకిస్తానన్నది మావయ్య కూతుర్ని . '

'నాకు పిల్ల నచ్చలేదు ' అతను నిర్మొహమాటంగా చెప్పాడు. రెండో అతను పిల్ల చదువు తక్కువన్నాడు. మూడో అతను పిల్ల చాయ తక్కువన్నాడు నాలుగో అతను ఒప్పుకున్నాడు కానీ నలభై వేలు కట్నం అడిగాడు నలభై వేలు ఈ రోజుల్లో పెద్ద కట్నం కాదు. కుర్రాడు బావున్నాడు. మంచి వుద్యోగం ఏమంటావు మావయ్యా ' అంది మీనాక్షి

'దాని తర్వాత ముగ్గురు పెళ్ళికున్నారు దీనికే యాభైవేలిస్తే వాళ్ళ సంగతేమిటి? అంత కట్నం ఇచ్చే స్థితిలో లేనే ' అన్నారు సుందరంగారు.

ఆ సంబంధమూ వదులుకోవాల్సి వచ్చింది

(ఇంకా వుంది)



# పెద్దకథ

# పార్వతీ కళ్యాణం

## చిత్రపు హనుమంతరావ్

(గత సంచిక తరువాయి)

మేనమామ కూతురికి సంబంధం కుదర్చడానికి మినాక్షి చేస్తున్న హడావుడి శ్రీపతిగారు గమనిస్తూనే ఉన్నారు. రామచంద్రమూర్తి పార్వతి పెళ్ళి చెయ్యకుండా సుధకి పెళ్ళి చెయ్యడమే నచ్చలేదు. రామచంద్రమూర్తి మీద ఆయనకు కోపం రాను రాను ఎక్కువైంది. నోరు మూసుకుని ఎంతసేపని ఉండగలరు?

"రావుడూ పిల్ల పెళ్ళి చేస్తున్నావు సంతోషమే.... ఇంట్లో ముప్పయ్యేళ్ళొస్తున్న చెల్లెలు పెళ్ళికుందన్న విషయం గుర్తుందా? పందొమ్మిదేళ్ళ కూతురి పెళ్ళికి తొందరొచ్చిందా? చెల్లెలుకి పెళ్ళి చెయ్యాలన్న జ్ఞానం లేకపోయిందా?"

రామచంద్రమూర్తి తల దించుకున్నాడు. భర్తకి వకాల్తా పుచ్చుకుంటూ మినాక్షి అంది:

మావయ్యగారూ... పార్వతి పెళ్ళి విషయంలో మా ప్రయత్న లోపం లేదు. సంబంధాలు చూస్తూనే ఉన్నాం... ఏదీ కుదరడం లేదు... దానికింకా కల్యాణ ఘడియ రాలేదు. ఎన్ని సంబంధాలు చూసినా ఏం లాభం..."

శ్రీపతి గారి కోపం తారస్థాయికి చేరింది.

"అవును తల్లీ.... మీరు పార్వతి పెళ్ళి కోసం తెగ ఆదుర్దాపడి పోతున్నారు... సంబంధాలు తెగ చూస్తున్నారు. అయినా కుదరడం లేదు. అయినా నాకు తెలీక అడుగుతాను... పార్వతికి ఏం తక్కువ? చదువు సంధ్యలా? గుణగణాలా? రూపు రేఖలా... పైగా బ్యాంకిలో ఉద్యోగం చేస్తోంది.. దాని పెళ్ళి పదేళ్ళ క్రితమే జరగాల్సింది... పదేళ్ళుగా ఏ సంబంధమూ కుదర లేదంటావు.... మీ మావయ్య కూతురి పెళ్ళి కోసం నువ్వు పడుతున్న తాపత్రయం చూస్తూనే ఉన్నాను. ఆడబడుచుకి పెళ్ళి కావడం నీ కిష్టం లేదు... దానికి పెళ్ళయిపోతే నీకు ఇంటి వాకిరీ చేసే మనిషుండదు... దాని సంపాదనా మీకు దక్కదు... పదేళ్ళుగా దానికి మీరు చూసిన సంబంధా లెన్ని? అది మీ దగ్గరున్నంత కాలమూ దానికి కల్యాణ ఘడియ రాదు... మినాక్షీ నువ్వు తెలివైన దానివే... నన్ను బుకాయిద్దామని చూడకు...."

మినాక్షి విసవిసా నడుస్తూ వెళ్ళి పోయింది. శ్రీపతిగారు తిరిగి అన్నారు...

రావుడూ... మీ అమ్మ నిన్ను చూసుకుని మురిసి పోయేదిరా... నువ్వేదో వంశాన్ని ఉద్ధరిస్తావనుకుంది. పార్వతికి మంచి సంబంధం చూసి పెళ్ళి చేస్తావనుకుంది. నువ్వు ప్రయోజకుడివే... కాదనను... ఓ కొడుకుని "మెడిసిన్", ఓ కొడుకుని "ఇంజనీరింగ్" చదివిస్తున్నావు... కూతురికి ఓ "ఇంజనీరు"ని తెస్తున్నావు.... ఇల్లు కట్టు కున్నావు... ఇదంతా నీ ప్రయోజకత్వమే నంటావా? పొలం అమ్మి ఇల్లు కట్టేవు... పదేళ్ళుగా పార్వతి సంపాదించి నీ చేతుల్లో పోస్తోంది... వదినకి ఎంతో చెప్పాన్రా పొలం అమ్మద్దని... వినదికాదు. "నా కొడుకు రాముడంది... పార్వతి బాధ్యత వాడే తీసుకుంటాడు" అంది. పొలం అమ్మగా వచ్చిన డబ్బుతో ఇల్లు కట్టేవు... ఇంటి మీద అద్దె కూడా వస్తోంది. పార్వతికి పెళ్ళికాకపోతే మీకే లాభం. మీ పంచన పడివుంటుంది. జీతం నీ చేతుల్లో పోస్తుంది. పోనీ వదినిచ్చిన నగలేనా దానికుంచేవా? అదీ మీ ఆవిడకే సింగారించేవా?"

రామచంద్రమూర్తి మాట్లాడలేదు.

'నగలు కూడా దానికి లేకుండా చేశావురా? దాని సంపాదన అనుభవిస్తున్నారు. పొలంలో వాటా ఇవ్వవలసి వస్తుందని మీ అమ్మ వుండగానే దాన్ని అమ్మించేశావు. దాని సంపాదనలో నాలుగోవంతు దాచినా దాని పెళ్ళి ఘనంగా జరిగేది కదరా ! నీ దృష్టిలో అది కేవలం డబ్బులిచ్చే చెట్టు, పని మనిషి. దానికి మనసుండదు, కోరికలుండవు. దానికి పెళ్ళి పెటాకులూ అవసరం లేదు. మనిషికింత స్వార్థం పనికిరాదురా. మీ అమ్మా నాన్న ఏ లోకంలో వున్నారో కాని నువ్వింత ప్రయోజకుడివైనందుకు మురిసిపోతార్రా. ఆడపిల్ల డబ్బు తినటం, ఉసురు పోసుకోడం మంచిది కాదు.నువ్వు పెళ్ళాం చేతిలో కీలుబొమ్మవి. నీ యింట్లో వున్నంత కాలమూ పార్వతికి పెళ్ళి కాదు. నాకు అన్నయ్య కూతురొకటీ ... నా కూతురొకటీ కాదు. అదీ నా కూతురే అనుకుంటాను నువ్వు చూస్తుండు దానికి మంచి సంబంధం చూసి నేనేపెళ్ళి చేస్తాను.

రామచంద్రమూర్తి వంచిన తల ఎత్తలేదు.

పక్క గదిలో మేనమామతో కబుర్లాడుతున్న మినాక్షి చెవిన ఆయన మాటలు పడకపోలేదు.

వింటున్నావా మావయ్యా . ఆ ముసలాయన మీ అబ్బాయి మీద ఎలా ఎగిరెగిరి పడుతున్నారో పొలం అమ్మేమంటే ఎందుకు అమ్మేం? అద్దె ఇళ్ళల్లో బాధలు పడిపడి సొంత యిల్లు కట్టుకుందామనేగా? ఇల్లు మా ఒక్కరికోసమే కట్టామా? అందరూ ఉండటానికే కద? పార్వతీ వుంటోంది కద? దానికో గది ప్రత్యేకంగా ఇచ్చేము కద . పెద్దాడికి మెడిసిన్‌లోనూ, చిన్నాడికి ఇంజినీరింగ్‌లోనూ సీట్లు వచ్చాయి. వాళ్ళు పెద్ద చదువులు చదువుతున్నారని ఆయనకెంత అసూయో చూడు. సుధకి ఇంజనీరు భర్త వస్తున్నాడంటే అది దాని అదృష్టం. అది చక్కనిది, అఖరికి దానికి మంచి సంబంధం కుదిరిందని కూడా ఏడుపే"

సుందరం గారు మేనకోడల్ని సముదాయిస్తూ అన్నారు.

"ఆ ముసలాయన తీరుతెన్నులు చూస్తూనే వున్నానే మినా. కొంతమంది అంతే. ఎవరేనా పచ్చగా వుంటే చూడలేరు. అలాంటి వాళ్ళ మాటలు పట్టించుకోకూడదు. పెళ్ళి దగ్గర పడింది. అనవసరంగా మనసు పాడుచేసుకోకు. నువ్వసలే అర్భకురాలివి"

మినాక్షికి పినమామగారి మాటలవల్ల అత్తగారి రవ్వల దుద్దులు, చంద్రహారాలూ, కాసుల పేరూ మళ్ళీ గుర్తుకొచ్చాయి. అసలు కూతురి పెళ్ళి కుదిరినప్పటినుండీ బ్యాంకి 'లాకరు'లోంచి అవి తెమ్మని భర్తని పోరుతూనే వుంది. రామచంద్రమూర్తి "ఇదిగో అదిగో" అంటూ వాయిదాలు వేస్తూ వచ్చాడు. మినాక్షికి తన నగలకంటే వాటిమీద మోజెక్కువ. అవి హస్తగతం చేసుకోవాలన్న కోరిక బలంగా వుంది. రేపొద్దున్న పెళ్ళిలో అవికూడా అలంకరించుకొని తిరిగితే మరింత ఘనంగా ఉంటుంది. తగిన సమయం చూసి రామచంద్రమూర్తితో అంది.

'మన వియ్యాల వారు బాగా ఉన్నవాళ్ళు వియ్యపురాలి వంటినిండా నగలేనట. ఈ నగలతో ఆవిడ ముందు తీసికట్టుగా కనిపిస్తాను...'

'లాకరు'లోంచి ఆ నగలు పట్రండి

రామచంద్రమూర్తి అమాయకంగా అన్నాడు

'ఏ నగలు మినా?'

'లాకరులో నగల సంగతి మర్చిపోయారా ఏమిటి?'

'నీ నగలన్నీ ఇంట్లోనే వున్నాయిగదా'

'ఖర్మ... మీరుత్త మతిమరుపు మనిషి. బ్యాంకిలో వున్న నగలండీ. నా నగల విషయం కాదు బ్యాంకులో నగలు పెట్టిన విషయమే మర్చిపోయారా ఏమిటి? కనీసం ఆ 'లాకరు' అద్దేనా కడుతున్నారా? వాళ్ళు వేలంపాట వేసేశారా ఏమిటి?'

'అసలు నగలు వుంటే కద. వాళ్ళు వేలంపాట వేయటానికి... బ్యాంకిలో ఏ నగలూ లేవు...'

మినాక్షి నిర్ఘాంతపోయింది.

'అత్తయ్యగారి దుద్దులు, చంద్రహారాలు, కాసులపేరూ, ఏమైనట్లు?'

'ఏ నగలూ లేవు'

అయ్యో అయ్యో ఆ నగలూ అమ్మేశారా'

రవ్వలదుద్దులే యాభైవేలకి తక్కువుండవు కాసుల పేరు నల్లభై కాసులు, చంద్రహారాలు ముప్ఫయ్యి కాసులు. '

'ఓ వాటి సంగతా నువ్వు అడుగుతున్నది అవి ఎప్పుడో 'కృష్ణార్పణం' అయిపోయాయి అయినా అవి పార్వతి నగలు కద వాటి విషయం పార్వతే ఎప్పుడూ అడగలేదు వాటి విషయం నీకెందుకు? కత్తికి లేని దురద పెండలానికెందుకు?'

మీనాక్షి చాలాసేపు బుడిబుడి దీర్ఘాలు తీస్తూనే వుంది

* * *

మరునాడే పెళ్ళి మగపెళ్ళి వారు తరలివచ్చేరు 'కమ్యూనిటీ' హాల్లో మేడమీద గదులు వాళ్ళకి విడిది కింద ఇచ్చేరు కింద గదుల్లో ఆడ పెళ్ళివారు సర్దుకున్నారు ఇల్లు కూడా దగ్గరే కావడంతో కొంత మంది అక్కడ సర్దుకున్నారు 'కమ్యూనిటీ' హాలు పెళ్ళి జనంతో కళకళ్ళాడింది పార్వతి చురుగ్గా ఇంటికీ కమ్యూనిటీ హాలుకీ తిరుగుతోంది. మగపెళ్ళివారి అవసరాలు కనుక్కుంటోంది వాళ్ళు అడిగినవాటికి సౌమ్యంగా సమాధానాలు చెబుతోంది ముఖంలో చిరునవ్వు మాయటంలేదు రామచంద్రమూర్తి పరంజ్యోతి గారికి చెల్లెల్ని పరిచయం చేశాడు అంతవరకూ మూర్తికి ఓ చెల్లెలుందనే ఆయనకు తెలీదు

పరంజ్యోతి గారు పార్వతి కదలికల్ని గమనిస్తూనే ఉన్నారు సన్నగా, పొడుగ్గా, నాజూగ్గా, జాజి మొగ్గలా ఉంది బంగారు నగలేమీ వంటిమీద లేవు చేతికొక వాచి మాత్రం ఉంది కట్టుకున్నది కూడా సాదా పోలిస్టరు చీరే అయితేనేం లక్ష్మీదేవిలా కళకళ్ళాడుతోంది ముఖంలో చిరునవ్వు, విశాలమైన కళ్ళల్లో కాంతి తగ్గటం లేదు ఆమె మాటల్లో మంచీ మర్యాదా ఎవ్వరినైనా ముగ్ధుల్ని చేస్తాయి పార్వతికింకా పెళ్ళి కాలేదని తెల్సింది బ్యాంకిలో ఉద్యోగం చేస్తోందని తెలిసింది పార్వతి కింకా పెళ్ళెందుకు కాలేదు? ఆ పిల్లకి పెళ్ళిపట్ల విముఖత వుందా?కాకపోతే అన్నా వదినల అశ్రద్ధ కారణమా? చెల్లెలు పెళ్ళికుండగా పంధొమ్మిదేళ్ల కూతురికి పెళ్ళి చేస్తున్న మూర్తి ఎలాంటి వాడు?స్వార్థపరుడా?ఆడపిల్లకి ఎన్ని వున్నా తల్లి తండ్రుల లోటు తీర్చేది కాదు తోడబుట్టిన వాళ్ళు కూడాపెళ్ళి విషయం పట్టించుకోరు!

రామచంద్రమూర్తి ప్రతీదానికీ చెల్లెల్ని సంప్రదిస్తున్నాడు పెళ్ళి వారిలో కొందరికి "పార్వతిగారు' మరి కొందరికి "పార్వతి". మగపెళ్ళి వారికి ఏవిధమైన అసంతృప్తి లేకుండా పెళ్ళి జరిగింది సుధ పరంజ్యోతిగారి కోడలై పోయింది- సురేంద్ర భార్య అయింది మగ పెళ్ళి వారితో సుధా వెళ్ళి పోయింది. ఆ తర్వాత శ్రీపతిగారూ, భార్యా వెళ్ళి పోయేరు సుందరం గారి కుటుంబం మాత్రం మరో నాలుగు రోజు లుండి మరీ వెళ్ళేరు.

రామచంద్రమూర్తి ఇల్లు చిన్నబోయింది సుధ హడావుడి పిల్ల ఆ పిల్ల లేని లోటు చెప్ప వచ్చినట్లు కన్పిస్తోంది పార్వతీ, రామచంద్రమూర్తిల సెలవు అయిపోయింది. వాళ్ళిద్దరూ ఆఫీసుల్లో చేరేరు

సుధ పెళ్ళి తర్వాత సుగుణమ్మా మీనాక్షిల మధ్య అంతగా మాటలు లేవు. నీళ్ళు పట్టుకునే టప్పుడు మాత్రం వాళ్ల మధ్య ఒకటో 'రెండో మాటలు దొర్లుతాయి

* * * * * * * *

సుధనీ, సురేంద్రనీ తన ఇంట్లోనే వుండమని రాజశేఖరం ఎంతగానో చెప్పేడు అయినా వాళ్ళు ఇష్టపడ లేదు. వెంగళరావు నగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకున్నారు పార్వతి పని చేసే బ్యాంకి సంజీవరెడ్డినగర్‌లో వుంది. పార్వతి బ్యాంకూ సుధ ఇల్లూ దగ్గర కావడంతో పార్వతీ సుధా ఇంచు మించు రోజూ కల్సుకునే వారు. మధ్యాహ్నం సుధ బ్యాంకికి వచ్చేది తను రాకపోతే పార్వతి వాళ్ళింటికి వెళ్లేది సుధకి మేనత్త దగ్గరున్న చనువు తల్లి దగ్గర లేదు తల్లి మీద ఉన్నది భయం మేనత్తంటే 'అభిమానం పార్వతికి సుధంటే ఎప్పుడూ ముద్దే సుధని కన్నది మీనాక్షే అయినా పెంచింది పార్వతే తనకేం కావాల్సినా సుధ మేనత్తనే అడుగుతుంది ఉద్యోగంలో చేరేక సుధ కోరింది పార్వతి ఎప్పుడూ కాదన లేదు

ఆ రోజు మధ్యాహ్నం సుధ రాలేదు బ్యాంకిలో పని ఒత్తిడి వల్ల పార్వతికి వీలుపడ లేదు ఆ సాయంత్రం పార్వతి సుధ ఇంటికి వెళ్లింది ఆమె వెళ్ళిన కొద్ది సేపటికి సురేంద్ర వచ్చేడు కాఫీ ఫలహారాలయ్యేక లోకాభిరామాయణంలో పడ్డారు ఇల్లు చేరేసరికి రాత్రి ఎనిమిదైంది పార్వతి భయపడుతూనే ఇంట్లోకి అడుగు పెట్టింది మీనాక్షి కళ్ళెర్రజేసి చూసింది

"మహారాణీ వారి తిప్పట్లయ్యాయా?"

రామచంద్రమూర్తి నిస్సహాయంగా చెల్లెలి వైపు చూసేడు

"రోజూ మధ్యాహ్నం పూట సుధ బ్యాంకకి వస్తుంది. అది రాకపోతే నేనే వాళ్ళింటికి వెడతాను ' ఇవాళ అది రాలేదు నాకూ వెళ్లడానికి వీలుపడ లేదు అంచేత దాన్ని చూద్దామని వాళ్ళింటికి వెళ్లేను "



'నేను చెప్పేను కద మీనా అది సుధ ఇంటికి వెళ్ళుంటుందని "

'మీరూరుకోండి అని అతడ్ని ఓ కసురు కసిరి పార్వతితో అంది

ఆ మాట ముందే చెప్పచ్చుకదే పార్వతీ పెళ్ళికాని ఆడపిల్ల టైముకి ఇల్లు చేరకపోతే ఎంత ఆదుర్దాగా వుంటుందో నీకు తెలీదు రెండు గంటల్నుండీ నా బుర్ర పని చెయ్యడం లేదు అది సరే సుధ ఎలా వుంది? అప్పుడే దాన్ని చూసి వారం దాటింది

'సుధకేం వదినా సురేంద్ర ఎంతో మంచివాడు వాళ్ళిద్దరూ హాయిగా ఉన్నారు '

మీనాక్షికి ఎంతో సంతోషమైంది పార్వతి తిరిగి అంది

అసలు వెంటనే వచ్చేద్దా మనుకున్నాను వాళ్ళిద్దరూ రానిచ్చేరు కాదు నీ అల్లుడికి రవ్వ దోశెలు ఇష్టమట ఎలా చెయ్యాలని అడిగింది చెప్పేను అదే చేసింది ఎంత బాగా చేసిందను కున్నావు సురేంద్ర దాన్ని ఎంత మెచ్చుకున్నా డనుకున్నావు మన పిల్లని మనం పొగుడుకో కూడదు కాని సుధ ఎంత పనిమంతురాలై పోయిందను కున్నావు ఇల్లెంత చక్కగా పెట్టుకుందను కున్నావు

మీనాక్షికి పార్వతి మీద కోపం పోయింది

'మంచి పని చేసేవు పార్వతీ నాకా ఇల్లు వదలడానికి కుదరదు నీ ఆఫీసుకి దానిల్లు దగ్గరే కాబట్టి చూసి వస్తూ౦డు ' అయితే దాని ఇంటికి వెళ్లేటట్లయితే ముందు చెప్పు నీ గురించి నాకే బెంగా ఉండదు

వదినా వంటెంత వరకూ వచ్చింది

నువ్వు రాలేదని బెంగతో కూర్చుండి పోయేను ఇంక వంటిక్కడ చేస్తాను? అసలు కాఫీ కూడా తాగ బుద్ధి కాలేదు

"నేను చేస్తానులే వదినా " అంటూ పార్వతి వంట గదిలోకి వెళ్ళింది

ఆ తర్వాత పార్వతి సుధ ఇంటికి వెళ్లేటట్లయితే వదినగార్కి ముందుగానే చెప్పేది. పార్వతి రాత్రి పదింటికి ఇల్లు చేరినా మీనాక్షి ఏమి అనేది కాదు' కూతురి గురించి అడిగేది

నాలుగైదు నెలలు గడచి పోయేయి ఓ ఆదివారం సురేంద్రా సుధా రామచంద్రమూర్తి ఇంటికి వచ్చేరు సుధ తండ్రితో అంది

"ఆయన ఆఫీసుకి ఓ ఇరవై రోజులు సెలవు పెట్టేరు నాన్నా మైసూరూ, వూటీ అదీ చూడ్డానికి వెడుతున్నాం '

రామచంద్రమూర్తి, మీనాక్షి ఎంతగానో సంతోషించేరు

నాలుగు ఊళ్ళూ పిల్లా పీచూ బయల్దేరక ముందే చూడాలే సుధా ఆ తర్వాత చూద్దామన్నా వీలుపడదు నేనూ మీ నాన్నా చూడగలిగేమా? ' అంది మీనాక్షి

ఎప్పుడమ్మా మీ ప్రయాణం?" అన్నాడు రామచంద్రమూర్తి

రేపు రాత్రే నాన్నా

నువ్వు వూళ్లో లేకపోతే నా కసలు తోచదే సుధా ' అంది పార్వతి

ఒక్క ఇరవై రోజులేకద అత్తా అంది సుధ'

సాయంత్రం అయిదున్నరకల్లా ఇల్లు చేరుకుంటోంది పార్వతి వదిననీ, అన్ననీ ఏ సినిమాకేనా వెళ్లమంటుంది మీనాక్షి మూర్తి రెండు సినిమాలు చూసేరు

నాలుగైదు రోజులు గడచి పోయేయి

సాయంత్రం ఏడు గంటలు దాటినా పార్వతి ఇల్లు చేరలేదు మీనాక్షికి సహనం అసలే తక్కువ రుస రుస లాడింది మరి కాసేపటికి మూర్తి ఇల్లు చేరుకున్నాడు కస్సు బుస్సు లాడుతున్న భార్యని చూసి ఏదో జరిగిందను కున్నాడు

మహారాణీ వారు ఇంకా ఇల్లు చేరలేదు ఎక్కడ తిరుగుతోందో?

'ఏ స్నేహితురాలింటికేనా వెళ్ళిందేమో?'

స్నేహితు రాలింటికే వెడుతోందో మరెక్కడికి వెడుతోందో.... ఈ మధ్య దానికి తెప్పటిక్కువైంది....

"ఆదుర్దా పడ్డ మెందుకు మీనా.... ఏ సినిమాకైనా వెళ్ళిందేమో, అదే వస్తుంది .. "

రామచంద్రమూర్తి పైకి అలా అన్నాడే కాని లోపల్లోపల ఆదుర్దా ఆదుర్దాగానే వుంది చెల్లెలికి చెప్పుకోదగ్గ స్నేహం ఎవరితోనూ లేదు సుధ ఇంటికి వెళ్ళిందనుకోడానికి అది వూళ్లో లేదు మరెందుకు రాలేదు? రోజు రోజుకీ జంట నగరాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువై పోతున్నాయి ఆడ పిల్లలకి బద్రత లేకుండా పోతోంది దానికి ఏ 'యాక్సిడెంటూ' జరగ లేదు కద? ఏ ఆపదా వాటిల్ల లేదు కద? క్షణ క్షణానికీ ఆదుర్దా ఎక్కువవు తోంది చీమ చిటుక్కుమంటే చాలు చెల్లెలు వచ్చిందేమోనని గేటు వైపు చూస్తున్నాడు

ఈ మధ్య తరచుగా ఆలశ్యంగానే వస్తోంది సుధ ఇంటికి వెళ్లేనంటే నిజమే ననుకునేదాన్ని వెర్రి మొద్దుని అదసలు సుధ ఇంటికే వెడుతోందో మరెక్కడికైనా వెడుతోందో నన్న ఆలోచనే వచ్చింది కాదు

'పార్వతి సుధ ఇంటికి తప్ప మరెక్కడికీ వెళ్లదు దాని కెవరూ స్నేహితురాళ్ళు లేరు బ్యాంకిలో మరో అమ్మాయి లక్ష్మి మాత్రమే వుంది ఆ పిల్లతో అంతగా చెప్పుకోదగ్గ స్నేహం లేదు రోజూ పేపర్లో చూస్తూనే వున్నాం ఆడ పిల్లల్ని ఎత్తుకు పోతున్నారని పార్వతికి ఏ ఆపదా వాటిల్ల లేదు కద?

ఆడపిల్లల్ని ఎత్తుకు పోతున్నారు మీ కళ్లకి మీ చెల్లెలు పిల్లలా కన్పిస్తోందేమో. దానికి ముప్పయ్యేళ్లొస్తున్నాయి నా అనుమానం దానికి మగ స్నేహితు లున్నారని వాళ్లతో షికార్లు కొడుతోందని '

నా చెల్లెలు అలాంటిది కాదు దించిన తల ఎత్తదు ఆఫీసులో కూడా పని వుంటేనే కాని మగవాళ్లతో మాట్లాడదు .

"యదార్థం నిష్ఠూరంగానే ఉంటుంది మీ కళ్లకి అది అలాగే కన్పిస్తుంది అతి వినయం ధూర్త లక్షణం.. అలాంటి వాళ్లని నమ్మమని లేదు... వాళ్ళు గ్రంథాలు నడపగల సమర్థులు.... ఎక్కడో పడుకుని పొద్దున్న వస్తుంది. అనవసరంగా మీ రెందుకు నిద్ర పోగొట్టుకోడం.... అదక్కడ ఏ సుఖాలు అనుభవిస్తోందో?...."

రామచంద్రమూర్తి సమాధానం చెప్పలేదు. ఏహ్యతతో భార్యని చూసేడు ఆ రాత్రంతా రామచంద్రమూర్తికి నిద్ర లేదు.

తెల్లవారింది. పార్వతి ఇల్లు చేరలేదు. మీనాక్షి సుగుణమ్మతో అంది:

"పార్వతి ఎం చేసిందో చూసేరా వదినగారూ?"

"ఏం చేసిందమ్మా?"

"రాత్రి ఇంటికి రాలేదు ."

"బస్సులు దొరికుండవు.... ఏ స్నేహితురాలింట్లోనో పడుకుని ఉంటుంది దానికింత ఆదుర్దా ఎందుకమ్మా?"

స్నేహితురాలింట్లోనే అంటారా వదినగారూ. స్నేహితుడింటో కాదంటారా?"


త్వరలో!

ఏడుకొండల కథలు

తాము తలలు వొంచి ఆపద మొక్కుల వాడిని అంతెత్తుగా నిలబెట్టిన

7 కొండల కథలు!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల కోసం అందిస్తున్నాం!

-సం.

# ఉరి పోసుకున్న అప్పచెల్లెళ్ళు చెప్పిన కథ

"ప్రియమైన తోటి పౌరులారా.

మేము ఎందుకు ఆత్మహత్యకు పాల్ప డ్డామో మీకు తెలుసుకోవాలని లేదా? తెలుసుకోవాలని లేకపోతే కనీసం ఊహించలేరా? మాకు చట్టాన్ని కాపాడే తండ్రి, రాక్షసి లాంటి తల్లి వున్నారు. వీరిద్దరూ ఒక కుమార్తెకు పెళ్ళి చేసి చేతులు దులుపుకొని కూర్చున్నారు.

ఈ వివాహంతో తమ బాధ్యతలన్నీ తీరిపోయినట్లు వారు ఊపిరి పీల్చుకున్నారు. మేము విసిగిపోయాం. మా పట్ల నిర్వర్తించవలసిన బాధ్యత ఏదీ లేనట్లు వారు అభిప్రాయపడ్డారు. మమ్మల్ని పట్టించుకోలేదు సరికదా మా కోసం వీసమెత్తు బంగారం కూడా వాళ్ళు కొనలేదు. రోజువారీ ఖర్చులకు సంపాదిస్తే చాలు సరిపోతుందనుకునే వాళ్ళు తిట్టటమే కాకుండా మీరు చస్తే బావుండు అని తరచుగా వాళ్ళు శాపనార్థాలు పెడుతుండే వారు మేము చాలా సార్లు ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నించాం కాని మాకు ధైర్యం చాల్లేదు అనేక సార్లు దేవుడిని ప్రార్థించిన అనంతరం ఈ లేఖ వ్రాస్తున్నాను నా ఆత్మశాంతి కోసం మీరు తప్పనిసరిగా ప్రార్థించాలి

ఇట్లు,

(అందరి చేత అసహ్యించుకోబడిన)



ఈ లేఖ వ్రాసింది ఎవరో కాదు అందరు యువతుల్లాగే తానూ చదువుకొని విద్యావంతు రాలిని కావాలని, పెండ్లి చేసుకొని ఊహాలోకాల్లో విహరించాలని కలలు గని తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైతన ముగ్గురు తోబుట్టువులతో సహా ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకొన్న 21 సంవత్సరాల వయసులో వున్న ఒక కేరళ యువతి ఆమె పేరు సుమతి'

ఈ అక్కాచెల్లెళ్ళ విషాద గాథ వెనుక ఎంత దారుణమైన వ్యధ దాగి వుందో?'

ఉత్తర కేరళలోని పాల్ఘాట్ జిల్లాలో చిన్నగ్రామం నేతరకోడె అందరిచేతా మంచివాడనిపించుకున్న కానిస్టేబుల్ రామన్, కూలి పని చేసుకొనే భార్య తంగమని- 5 గురు కుమార్తెలు, కొడుకుతో ఆ గ్రామంలోని ఒక పూరిగుడిసెలో కాపురముంటున్నారు

ఐదేళ్ళ క్రితమే పెద్ద కుమార్తె భాగ్యవతి (27)కి నిరుద్యోగి అయిన రామకృష్ణన్ అనే వ్యక్తితో - 11 సవర్ల బంగారం, 4 వేల నగదు యిచ్చి- వివాహం చేశారు అతను తన భార్య నగలన్నిటిని అమ్మి వేసి కిరాణా దుకాణాన్ని ప్రారంభించాడు ఆ దుకాణం నష్టాలతో నడుస్తుండటంతో ముగ్గురు బిడ్డల తల్లి అయిన భాగ్యవతిని, తండ్రి దగర్నుంచి డబ్బులు తిసుకు రమ్మని హింసించే వాడు ఈ సందర్భంగా వారు తరచు తండ్రి యింట్లో ఘర్షణ పడుతుండేవారట కూడా

ఇదంతా చూస్తున్న మిగిలిన తోబుట్టువులు - శాంత (24), సుమతి, కనకం (19), శశికళ (17)లకు రేపు పెళ్ళయిం తర్వాత తమ గతి కూడా యింతే కదా అనే భావన ఏర్పడిపోయింది. పెండ్లి వారి కోర్కెలు పెద్దలు తీర్చలేకపోయిన కారణంగానే రెండో అమ్మాయి శాంత పెండ్లి ఆగిపోయింది.

మగాడై పుట్టడంతో తనకు యిటువంటి అనుభవం ఎదురు కాదని తమ్ముడు మణికాంతన్ (12) తో వాళ్ళు అనేవారట. అనేకసార్లు వారు ఆత్మహత్య చేసుకొనేందుకు ప్లాన్ వేశారని, తమతో పాటు ఆత్మహత్య చేసుకోమని అడిగారని అతను చెప్తున్నాడు.

తగిన కట్నం యిచ్చుకోలేక అవివాహితులుగా మిగిలిపోయి, అందరి చేత వ్రేలెత్తి చూపించుకొనేటువంటి దుస్థితి నుంచి విముక్తి పొందాలంటే ఆత్మహత్య కంటే వేరే మార్గం లేదనిపించింది కాబోలు ఒకానొకరోజున యింట్లో ఎవ్వరూ లేని సమయం చూసుకొని నలుగురు అక్కచెల్లెళ్ళు యింటి కప్పుకు ఉరిపోసుకొని అనంత వాయువుల్లో కలిసిపోయారు ఆత్మహత్య చెసుకొనే ముందు సుమతిపై లేఖ వ్రాస్తూ, తమ కోసం విచారించ వద్దని, బాగా చదువుకొని గొప్పవాడు కావాలని తమ్ముడిని కోరిందట

తప్పించుకొనేందుకు కూడా వీలులేని విషమ పరిస్థితుల్లో చిక్కుకున్న ఒక యువతి నిరాశ, దిగజారిపోయిన సమాజ విలువలను ఆ లేఖ ప్రతిబింబిస్తోంది అనటానికి సందేహం అవసరమా"

●

-తిలక్

సుగుణమ్మ మీనాక్షిని ఏవగింపుతో చూసి లోపలికి వెళ్ళిపోయింది రామచంద్రమూర్తి పేపరంతా తిరగేసేడు ఎక్కడా రోడ్డుప్రమాదాలూ, ఆత్మహత్యలూ లేవు పరిచయస్తుల ఇళ్ళకి వెళ్ళేడు పార్వతి ఆచూకీ తెలిసిందికాదు బ్యాంకికి వెళ్ళేడు పదిహేనురోజులు సెలవు పెట్టిందని తెలిసింది

వెంకటలక్ష్మి అంది

"నిన్న ప్రొద్దునే సెలవుపెట్టింది అంత హఠాత్తుగా ఎందుకు పెట్టిందో అర్థంకాలేదు మనిషి మామూలుగాలేదు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు వుంది హఠాత్తుగా సెలవు శాంక్షన్' చెయ్యడానికి మేనేజరు ఒప్పుకోలేదు ఎన్నడూలేనిది పార్వతి ఎంతో కోపం తెచ్చుకుంది 'పదేళ్ళుగా నేను తీసుకున్న సెలవు నెల కూడా లేదు ఇప్పుడు అత్యవసరమై సెలవు పెట్టేను మీరు కాదన్నా ఆగేదిలేదు హెడ్డాఫీసుకి తెలియపర్చి వెళ్ళిపోతాను నా జీవిత సమస్య పరిష్కరించుకోవాల్సివుంది' అంది తనతో మాట్లాడ్డానికే భయం వేసింది' సెలవులో వూరెడతావా" ఈ వూళ్ళోనే వుంటావా" అంటే 'వెడతాను' అంది ఏ వూరో చెప్పలేదు

రామచంద్రమూర్తి ఆశ్చర్యపోయేడు అర్థాంతరంగా సెలవుపెట్టాల్సిన అవసరమేమొచ్చింది" ఏ వూరు వెళ్ళింది" ఎందుకు వెళ్ళింది" కట్టుబట్టలతో ఎందుకు వెళ్ళాల్సొచ్చింది" భార్య అన్నట్లు ఎవరితోనైనా వెళ్ళిందా" ఎవడైనా మాయచేసి తీసుకపోయేడా" ఏ ఆపదలోనైనా చిక్కుకుందా" రామచంద్రమూర్తికి సమాధానాలు దొరికేయికాదు

భర్తని చూస్తూనే మీనాక్షి అంది

దాని ఆచూకీ ఏమైనా తెలిసిందా"

పదిహేనురోజులు సెలవుపెట్టిందట వెంకటలక్ష్మితో వూరు వెడతానని చెప్పిందట

నేను చెప్పలేదా" అది ఎవడితోనో లేచిపోయివుంటుందని నా చెల్లెలు అలాంటిది కాదు అంటూ చిలకపలుకులు వల్లించేరు

9

పాఠకులకో సవాల్!

## టిట్ ఫర్ టాట్

### -పతికన్నా పరపతి బెటర్. ఏమంటారు?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు. ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్టుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం.ప్రచురించిన రెంటికి రు. 25; రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం. సంచిక విడుదలైన వారంలోగా పంపాలి.మర్చిపోకండి. –సం.

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహం పడక మళ్లీ ప్రయత్నించండి!

### "మూడు ముళ్లు, నాలుగక్షింతలూ... ఇంతేగా పెళ్ళంటే?"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

**"అప్పుడే ఏమైంది... ముందుంది ముసళ్ళ పండగ...!!"**

–వి. ఎం. రవిచంద్రారెడ్డి (ప్రొద్దుటూరు)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ :

**"నీకేం బాబూ! నీవు మగపిల్లాడికి తండ్రివి... అలాగే అంటావు. ఒక్క ఆడపిల్ల పెళ్ళి చేసేటప్పటికి నా తల ప్రాణం తోకకొచ్చింది"**

–గుమ్మళ్ళ విఠల్ (మచిలీపట్నం)

### మరికొన్ని వాగ్బాణాలు

"మునిగి పోయేన్ని అప్పులు... నలిగి పోయేంత చాకిరీ... కూడా!"

–కె. ఎన్నార్‌నమ్మి (పెనుగొండ)

"కాకపోతే అయిదు సవర్ల బంగారమూ, అరవైవేల క్యాషూ... అంతే!

–కె. సుబ్బలక్ష్మి (కందుకూరు)

"ఏడడుగులు, ఎనిమిది చోట్ల అప్పుల సంగతో ?!"

–ఎ. వి. ఆర్. ప్రసాద్ (నెల్లూరు)

### లక్కీ పేర్లు

పి. శ్రీదేవి (కడప), ఎస్ శ్రీనివాసరావు (ద్రాక్షారామం), ఎస్ వి మహేష్‌బాబు (ప్రొద్దుటూరు), ఆర్. వీరరాఘవులు (సూళ్ళూరుపేట), సి. వి. నరసింహదాసు (విజయనగరం), కె. వి. మధుసూదనరావు (కాకినాడ), పి వి. సుబ్బారావు (పాలకొల్లు), కె. రవికుమార్ (తెనాలి), ఎం. డి. ఖాసిం (చినఓగిరాల), కె వి సుబ్బారావు (బెర్హంపూర్), పి. నాగమణి (విశాఖపట్నం)

## పార్వతీ కళ్యాణం

పోలీసురిపోర్టు యివ్వండి ఎక్కడవున్నా తీసుకొచ్చి పడేస్తారు. కాళ్ళు విరగ్గొట్టి స్టోర్రూములో పడేస్తేసరి ఓ మూల పడివుంటుంది దానికీమధ్య వళ్ళు బలిసిపోయింది ఆఫీసునుండి తిన్నంగా ఇంటికి రావడంలేదు ఎవడితో షికార్లుకొట్టివస్తోందో 'సుధ ఇంటికి వెళ్ళేను వదినా' అంటే నిజమే ననుకున్నాను ఈ భాగోతం చాలాకాలంగానే జరుగుతోంది ఇప్పుడు బరితెగించి ఏకంగా లేచిపోయింది చీ చీ ఇలాంటి వెధవపనులు ఇంటావంటా వున్నాయా? పరువూ, ప్రతిష్ఠ మంటగలిపేసింది. ఇంతకాలమూ పరువుగా బ్రతికేం. ఇప్పుడు ఇది చేసినపనికి తలెత్తుకోలేం "

"మీనా సెలవుపెట్టిందని తెలిసింది ఊరు వెళ్ళిందని తెలిసింది అర్ధాంతరంగా కట్టుబట్టలతో ఎందుకు వెళ్ళింది? ఎవరితోనూ తనంతట తాను వెళ్ళివుండదు ఎవడైనా మాయచేసి తీసుకువెళ్ళాడేమో?"

అవును పాపం మీ చెల్లెలు పసిపాప ఎవడో చాక్లేట్లిస్తానని మాయచేసి తీసుకుపోయివుంటాడు కాకపోతే పుణ్యక్షేత్రాలు చూడ్డానికి ఏ భారతదేశ 'యాత్రా స్పెషల్'లో ఎక్కివుంటుంది! ఇంత జరిగినా దాన్ని వెనకేసుకురావడానికి సిగ్గులేదా? చింతచచ్చినా పులుపు చావదు మరి "

రామచంద్రమూర్తి నాలుగు మెతుకులు కొరికి ఆఫీసుకి ఆదరాబాదరాగా వెళ్ళిపోయేడు

మీనాక్షి సుగుణమ్మతో అంది.

వదినగారూ. .. పార్వతి ఆఫీసుకి సెలవుపెట్టిందట! ఊరు వెడుతున్నానని చెప్పిందట! ఎవడితోనో లేచిపోయిందేమో?"

'సుగుణమ్మకి నమ్మశక్యం కాలేదు పార్వతి ఒక్కనాటికీ అలా చెయ్యదు

నేను నమ్మనమ్మా మీనా! పార్వతి అలాచేసే పిల్లకాదు ఓ పెళ్ళికాని పిల్లమీద అలాంటి అభాండాలు వెయ్యడం చాలా తప్పు. ఎవడితోనో లేచిపోయిందని నీ కెలా తెలుసు? నువ్వు చూసేవా? పోనీ నువ్వన్నట్టు పార్వతి అలా చేసినా తప్పుపట్టను. నువ్వెప్పుడైనా పార్వతిని ప్రేమతో చూసేవా? పంధొమ్మిదేళ్ళ సుధకి పెళ్ళిచేసేవు పదేళ్ళు పెద్దదైన పార్వతి పెళ్ళిగురించి నువ్వెప్పుడైనా ఆలోచించేవా? పార్వతి మాత్రం ఆడపిల్లకాదా? పెళ్ళిచేసుకోవాలని దానికిమాత్రం వుండదా? దానికి మాత్రం సంసారం ఏర్పడాలని వుండదా? మీరు దానికి పెళ్ళిచెయ్యరు జీవితాంతమూ మీకు వూడిగం చెయ్యాల్సిందేకద? తప్పులెన్నేముందు మన తప్పుల్ని తెలుసుకోవడం మంచిది! మీనాక్షి మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళిపోయింది

(ఇంకావుంది)



## పెద్ద కథ

# పార్వతీ కళ్యాణం

### చిత్రపు హనుమంతరావ్

(గత సంచిక తరువాయి)

రోజులు గడచి పోతున్నాయి రామచంద్రమూర్తిలో చాలా మార్పు వచ్చింది అతని మాటల్లో ఉత్సాహం లేదు బట్టలమీద శ్రద్ధలేదు తిండిమీద ధ్యాసలేదు గెడ్డం పెరిగిపోయింది ఇరవై నాలుగ్గంటలూ అతడి ఆలోచనలు చెల్లెలి గురించే చెల్లెలి విషయం పిన తండ్రికి తెలిస్తే ఏమంటాడు? రోజూ 'బాంకి'కి ఫోనుచేస పార్వతి వచ్చిందేమోనని వాకబు చేస్తున్నాడు అల్లుడి కోసం ఫోను చేస్తున్నాడు సాయంత్రాలు కూతురు వచ్చిందేమోనని వాళ్ళింటికి వెడుతున్నాడు అతడి బాధలో పాలు పంచుకొనే వాళ్ళే లేక పోయెరు కూతురు వుంటే అతడి బాధలో పాలు పంచుకునేది కొందరు 'రామచంద్రమూర్తి చెల్లెలు లేచిపోయింది' అంటే మరి కొందరు 'ఏం చేస్తుంది ముప్పయ్యేళ్ళొస్తున్నా పెళ్ళి పెటాకులూ లేవు అన్నగారికి పెళ్ళి చేసే యోచనేలేదు' అంటున్నారు ఇక మీనాక్షి రోజూ క్రమం తప్పకుండా ఆడబడుచుని తిట్టిపోస్తోంది అంతటితో ఆగక రామచంద్రమూర్తి వంశాన్ని తిట్టిపోస్తోంది అడిగిన వాళ్ళకీ, అడగని వాళ్ళకీ' మా ఆడబడుచు లేచిపోయిందని నోరింత చేసుకుని చెబుతోంది!

* * * * * * *

రామచంద్రమూర్తి ఆఫీసు చేరిన కొద్ది సేపటికే సురేంద్ర ఫోను చేసి చెప్పేడు- పొద్దున్న తాము వచ్చినట్లు కూతురు వచ్చిందంటే మూర్తికి ప్రాణం లేచి వచ్చింది ఆఫీసుకి మధ్యాహ్నం సెలవుపెట్టి కూతురింటికి వెళ్ళేడు సుధ తండ్రిని చూసి ఆశ్చర్యపోయింది గెడ్డం పెరిగింది చాలా చిక్కిపోయేడు కళ్ళలో వెలిగి పోయేయి కళ్ళల్లో జీవం లేదు సుధ ఆదుర్దానిండిన స్వరంతో అంది

'ఏవిటి నాన్నా ఈ కొద్ది రోజుల్లో ఇంత చిక్కిపోయేవు ఆరోగ్యం బావుండడం లేదా? డాక్టరు దగ్గరకు వెళ్ళేవా? మందులు తీసుకుంటున్నావా '

రామచంద్రమూర్తి విరక్తిగా నవ్వాడు

'నా జబ్బుకి ఏ డాక్టరూ మందివ్వలేడు తల్లీ ఈ జబ్బు శారీరకమైంది కాదు మనోవ్యధకి మందేవిటి?

సుధ ఆశ్చర్యపోతూ

'మనో వ్యధా ఎందుకు? అంది'

'మీ అత్త '

'అత్తకేమయింది? '

'మీ అత్త ఇల్లు విడిచి వెళ్ళిపోయింది నువ్వు వెళ్ళిన నాలుగైదు రోజులకి ఆఫీసుకి వెళ్ళిన మనిషి తిరిగి రాలేదు బ్యాంకిలో అడిగితే సెలవుపెట్టిందన్నారు వూరెడుతున్నానని వెంకటలక్ష్మికి చెప్పిందట నాకు అర్థం కావడంలేదు పార్వతి వూరు వెళ్ళడమేమిటి? ఎందుకు వెళ్ళింది? కట్టుబట్టలతో వెళ్ళాల్సిన అవసరమేమొచ్చింది? అసలు వూరు వెళ్ళిందా? ఏ ఆపదా రాలేదుకద ఏ అఘాయిత్యమూ చెయ్యలేదు కదా నా బయమల్లా అది ఏ విపత్కర పరిస్థితిలో చిక్కుకుందోనని

సుద మాట్లాడలేదు తండ్రివైపు చూస్తూ ఉండిపోయింది

'నేను దానికోసం బెంగపెట్టుకుంటే, మీ అమ్మ అది లేచిపోయిందని నలుగురికీ చెప్పుకుని ఆనందిస్తోంది నేనెప్పుడూ నా స్వార్థమే చూసుకున్నాను ఇల్లు కొడుకుల చదువు కూతురి పెళ్ళి దానికి పెళ్ళి చేసి పంపిద్దామనుకోలేదు అది విరక్తితో వెళ్ళి పోయిందేమో? ఏ అఘాయిత్యమైనా చేసిందేమో? దానికి ఏ ఆపదైనా వచ్చిందేమో? '

సుధ నిట్టూరుస్తూ

'అత్త ఆత్మహత్య చేసుకునేంతటి బలహీనురాలు కాదు ఆపద వచ్చిందని ఎందుకనుకుంటావు తనను తాను రక్షించుకోగల శక్తి అత్తకి వుంది ' అంది '

'అంతేనంటావా సుదా' అది క్షేమంగా ఉందంటావా చాలమ్మా చాలు అదెక్కడ వున్నా క్షేమంగా వుంటే అంతే చాలు అది ఇంట్లో వున్నంత కాలమూ దానివిలువ తెలిసిందికాదు ఇప్పుడు క్షణ క్షణమూ అదే గుర్తొస్తోంది నా కోసం నా సంసారం కోసం పిచ్చిపిల్ల ఎంతగా తాపత్రయపడింది? దాని మనసెంత మంచిది? ఎప్పుడూ మన సుఖం కోసమే పాటుపడింది '

సుధ ఆలోచిస్తూ అంది

'అత్త పెళ్ళి చేసుకుందేమో?

రామచంద్రమూర్తి ఆశ్చర్యపోతూ 'పెళ్ళా అన్నాడు

'ఏం నాన్నా అంతగా ఆశ్చర్య పోతున్నావు అత్త పెళ్ళి చేసుకోకూడదా? '

'కాదమ్మా నా ఆశ్చర్యం అందుకు కాదు తనంతట తానే పెళ్ళి చేసుకుందంటే ఆశ్చర్యంగా వుంది '

'అత్త పెళ్ళి చేసుకుని వచ్చిందనుకో నువ్వు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తావా? అమ్మ అత్తని నానా మాటలూ అనకుండా అదుపులో పెట్టగలవా '

'పార్వతి పెళ్ళి చెయ్యడం నా బాధ్యత నా బాధ్యత విస్మరించి నా స్వార్థం నేను చూసుకున్నాను ఎన్నోసార్లు దానికి పెళ్ళి చెయ్యాలని ప్రయత్నించేను మీ అమ్మ పడనిచ్చింది కాదు పెద్దన్నయ్యని మెడిసిన్, చిన్నన్నయ్యని ఇంజనీరింగ్ చదివిస్తున్నానంటే, నీకు పాతికవేలిచ్చి ఇంజనీరు భర్తని తెచ్చేనంటే అది నా ప్రయోజకత్వం కాదు పార్వతి ఆసరాలేకపోతే నీ అన్నలిద్దరూ గుమాస్తాలుగానే ఉండేవారు నీకూ ఓ గుమాస్తా భర్తనే తేగలిగేవాణ్ని ఇల్లు ఎలాకట్టేననుకుంటున్నావు పొలం అమ్మేసి కట్టేను అది నోరెత్తలేదు అయినా మీ అమ్మకి తృప్తిలేదు పెళ్ళి కాకుండా అది జీవితాంతమూ మా పంచనే ఉండాలనుకుంటుంది పెళ్ళయితే దాని జీతం అందదని బయం ఇప్పుడు అన్నయ్యల చదువంటోంది ఆ తర్వాత కోడళ్ళు రావాలంటుంది చెల్లెలికి పెళ్ళయిందంటే సంతోషించని అన్న ఉంటాడా? పైకి కనిపించకపోయినా నా గుండెల్లో దానికి ఉన్నతమైన స్థానం ఉంది నేను కోరుకునేది అది సుఖంగా ఉండటం నేను మీనాక్షి భర్తనే కాదు పార్వతికి అన్నయ్యని కూడా నువ్వన్నట్లు అది పెళ్ళి చేసుకుంటే మనసారా ఆశీర్వదిస్తాను మీ అమ్మని

10-3-'89 సంచికలో
ఈ అమ్మాయికి పెళ్ళవుతుందా?
సీరియల్ ప్రారంభం!

అదుపులో పెట్టడమే కాదు, దాన్ని నోరెత్తనివ్వను

సుధ తేలిగ్గా నిట్టూర్చి అత్త పెళ్ళయిందంటే నీలో ఎలాంటి మార్పు వస్తుందో ననుకున్నాను అత్త పెళ్ళి నీకు సంతోషాన్ని కల్గిస్తుందని తెలిసేక నేనెందుకు దాయాలి? అత్త పెళ్ళి ఎంతో వైభవంగా పది రోజుల క్రిందటే జరిగింది నాన్నా

రామచంద్రమూర్తి తెల్లబోయాడు.

'నీకెలా తెలుసు ?

'నేనూ మీ అల్లుడుగారూ పెళ్ళికి హాజరయ్యాం కాబట్టి అన్నయ్యలిద్దరూ వచ్చేరు అన్నయ్యలూ, మీ అల్లుడూ ఎంతో హడావుడి చేసేరు

రామచంద్రమూర్తి నిశ్చేష్టుడయ్యేడు తన చెల్లెలి పెళ్ళి తనకు తెలియకుండానే జరిగింది పైగా అది గుళ్ళో పెళ్ళి కాదు 'రిజిష్టరు మ్యారేజి కాదు తన ఎల్లలూ, అల్లుడూ దగ్గరుండి జరిపించేరు

'పెళ్ళి ఎంతో వైభవంగా జరిగింది నాన్నా చిన్న తాతయ్య చిన్న బామ్మ కన్యాదానం చేసేరు '

పిన తండ్రి అన్నమాట నిలబెట్టుకున్నాడు అన్నగారి కూతురిపెళ్ళి తనే చేసేడు మరి తను తల్లికిచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయేడు

'నువ్వూ అమ్మా పెళ్ళికి రాకపోవడం లోటే నాన్నా అయితే పరిస్థితులలా వచ్చేయి నువ్వేమి అనుకోనంటే ఓ మాట చెబుతాను '

'చెప్పమ్మా '

'చెల్లెలి పెళ్ళి జరగడం నీకు సంతోషమే కాని మరిఅమ్మ? అత్త పెళ్ళి జరగడం అమ్మకి సుతరామూ ఇష్టం వుండదని మా అందరి అభిప్రాయమూ అమ్మ అడ్డుపడుతుందని మీకు తెలియనివ్వలేదు

నిజమే మీనాక్షికి తెలిస్తే పెళ్ళి జరిగేది కాదేమో" రామచంద్రమూర్తి అన్నాడు

నిజమేనమ్మా మి అమ్మకి తెలిస్తే పెళ్ళి జరగనిచ్చేది కాదేమో? పార్వతిని చూసి పదిహేను రోజులైంది పార్వతిని, పార్వతి భర్తని చూడాలని ఆత్రుతగా ఉంది వాళ్ళ ఇల్లు మికు తెలుసామ్మా వెళ్ళి చూస్తాను '

పెళ్ళవగానే వాళ్ళూ ఉత్తరదేశం చూడ్డానికి వెళ్ళారు మేము దక్షిణాదికి వెళ్ళాం మావయ్యగారి సెలవు ఇవాళ్టి వరకే ఉంది అత్తయ్యకి రేపటి వరకూ ఉందనుకో రేపొద్దున్న ఈ వూరు చేరుకుంటారు

'ఏ రైల్లో వస్తారమ్మా స్టేషనుకి వెడతాను '

'నాకూ తెలీదు నాన్నా అయినా నువ్వు స్టేషనుకి వెళ్ళడం బాగుండదేమో నిన్ను చూసి వాళ్ళిద్దరూ కంగారు పడవచ్చు సాయంత్రం వాళ్ళిద్దరూ మా ఇంటికి ఎలాగూ భోజనానికి వస్తారు నువ్వూ అమ్మా కూడా రండి నేను చెప్పిన విషయం గుర్తుంచికొ అమ్మని

ఆ విషయంలో నీకే బెంగా అక్కర్లేదు మా బాపగారెలా ఉంటారమ్మా? నా చెల్లెలికి తగ్గట్టుంటారా?"

'ఆత్రుత ఎందుకు నాన్నా. రేపు సాయంత్రం చూస్తావుగా?

రామచంద్రమూర్తి చెల్లెలి భర్తని వూహిస్తూ ఉండిపోయేడు

'అత్త మా అందరికీ దేవత అత్తారింట్లో కూడా ఎంతో మంచి పేరు తెచ్చుకుంది వాళ్ళందరికీ అత్తంటే ఎంతో ఇష్టం నా యింట్లో అత్తకి ఏ మాత్రం అవమానం జరిగినా ఆయన సహించరు నేనూ సహించను అదే అయిన పక్షంలో మేమిద్దరం మీకు శాశ్వతంగా దూరమవుతాం '

'నేను హామీ ఇస్తున్నాను కదమ్మా మీ అమ్మని నోరెత్తనివ్వను

రామచంద్రమూర్తి బయల్దేరబోతూంటే సురేంద్ర వచ్చేడు తిరిగి కూర్చుండి పోయేడు కొంత సేపు వాళ్ళు చూసివచ్చిన ప్రదేశాల గురించి కబుర్లయ్యేయి

రామచంద్రమూర్తి ఇల్లు చేరేసరికి రాత్రి ఎనిమిదైంది

మీనాక్షి గొణుగింది

'మీకది రోజువారి కార్యక్రమమైపోయింది తప్పిపోయిన వాళ్ళని వెదకడంలో అర్థముంది కానీ వానికోసం వెదకడంలో అర్థంలేదు

'ఎవరిని

'అదే లేచిపోయిన ముం .

మీనాక్షి మాటలు పూర్తి కాలేదు రామచంద్రమూర్తి కుడి చెయ్యివచ్చి మీనాక్షి ఎడం చెంపని బలంగా తాకింది. మీనాక్షికి కళ్ళు బైర్లు కమ్మాయి కొద్ది క్షణాలు ఏం జరిగిందో అర్థం కాలేదు తీరా తెలిసేక నిర్ఘాంత పోయింది తనంటే బయపడే భర్తకి అంత ధైర్యం ఎలా వచ్చింది? మాటలు కూడదీసుకుని అంది

'తాగొచ్చేరా నన్ను కొడతారా ఎంత ధైర్యం '

'నోరుముయ్యి పిచ్చి పిచ్చిగా వాగేవంటే బెల్టుతీసి ఉతికేస్తాను సహనాన్ని చేతకానితనం అనుకోకు అమ్మాయీ వాళ్ళూ వూరు నుండి వచ్చేరు అల్లుడు ఫోను చేస్తే వాళ్ళింటికి వెళ్ళి వస్తున్నాను ఒ శుభవార్త తెలిసింది నా చెల్లెలి



పెళ్లయింది. ఎంతో వైభవంగా జరిగిందట... నీకెలా తెలిసిందని ఆశ్చర్యపోకు.... మన రక్తం పంచుకు పుట్టిన సుధే చెప్పింది.... పెళ్లికి మన పిల్లలు ముగ్గురూ, అల్లుడూ హాజరయ్యేరు. దాని పెళ్లి గుళ్లో జరగలేదు. 'రిజిస్ట్రారు' ఆఫీసులో జరగలేదు. శాస్త్రోక్తంగా జరిగింది. చిన్నాన్నా పిన్నీ కన్యాదానం చేసేరు.... చెల్లెలు మీద నేను చూపించలేని ప్రేమాభిమానాలు నా పిల్లలూ, అల్లుడూ చూపించేరు. మనం ఎప్పుడూ స్వార్థాన్నే చూసుకున్నాం... దానికి పెళ్లి చేసి పంపాల్సింది పోయి దాని సంపాదన దోచుకున్నాం. నువ్వు దానిచేత ఇంటి చాకిరీ చేయించేవు. దానికి పెళ్లయితే నీకు కష్టమే మరి... జీతం బత్తెంలేని పనిమనిషుండదు. పైగా సుధ ఏమందో తెలుసా? అత్తకి పెళ్లయితే డబ్బు ఇవ్వదని అమ్మ భయం.. అన్నయ్యల చదువయ్యే వరకూ అత్తకి పెళ్లి కానివ్వదు....' అంది అందుకే పెళ్లి విషయం మనకి తెలీకుండా జాగ్రత్త పడ్డారు.'

మీనాక్షికి పిల్లలమీద ఎంతో కోపం వచ్చింది. కన్న తల్లికంటే అది ఎక్కువైందా? అది ఏ తలమాసినవాడ్నో చేసుకుంటే.

'తగుదు మమ్మా' అంటూ హాజరయ్యేరు! సుధ– నిన్నగాక మొన్న పెళ్లయింది. అప్పుడే తనకి పాఠాలు చెప్పేంత ఎదిగింది.

రామచంద్రమూర్తి ఎంతో సంతోషంతో సుగుణమ్మకి చెప్పేడు.

'ఎంత శుభవార్త చెప్పావు. కాస్త ఆలస్యమైనా దానికో సంసారం ఏర్పడింది. అది ఎవరిని చేసుకున్నా సుఖంగా వుంటే చాలు' అన్నదావిడ.

ఆ రాత్రి రామచంద్రమూర్తికి చాలాసేపటి వరకూ నిద్రపట్టింది కాదు. అతడి కళ్ల ముందు చెల్లెలే మెదిలింది. తను పుట్టిన చాలా కాలానికి పదిహేనేళ్లకి పుట్టింది. తల్లీ, తండ్రి ఎంతో ముద్దు చేసేవారు. దానికి పద్నాలుగేళ్లొచ్చేసరికి తండ్రి పోయేడు. మరో రెండేళ్లకే తల్లి పోయింది. దాని ముద్దూ మురిపెమూ వాళ్లతోనే పోయేయి. తల్లికి మాట ఇచ్చేడు. 'చెల్లెలికి ఏ లోటూ రానివ్వనని మంచి సంబంధం చూసి పెళ్లి చేస్తా'నని తనిచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయేడు. కొంత వరకూ అదే తన సంసార బాధ్యత తీసుకుంది.

* * * * * * *

రామచంద్రమూర్తి ఆఫీసుకి వెడుతూ భార్యతో అన్నాడు:

'సాయంత్రం మనిద్దర్ని అమ్మాయి భోజనానికి రమ్మంది. నేను ఆఫీసు నుండి తిన్నగా వెడతాను... నువ్వు ఏ నాలుగింటికో 'ఆటో' చేసుకునిరా...'

రెండడుగులు వేసి–,

'పార్వతీ, భర్తా కూడా వస్తారు. పెద్దరికం నిలబెట్టుకుని దాన్ని ఆశీర్వదిస్తే మంచిది. అక్కడ ఏ రభసైనా చేద్దామనుకున్నావో నీ కన్న కూతురే నిన్ను బయటకు నెట్టేస్తుందని మర్చిపోకు...' అన్నాడు.

మీనాక్షి సమాధానం చెప్పలేదు.

ఆ మధ్యాహ్నం మీనాక్షికి మేనమామ దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. సువర్చల పెళ్లి విషయంలో తామెంత బెంగపెట్టుకున్నదీ జాలిగొలిపేలా రాసేరు. సురేంద్ర పిన తండ్రి రాజశేఖరం గురించి రాస్తూ, 'మీ ఆయనా సురేంద్రా చెబితే' అతను ఒప్పుకుంటాడన్న నమ్మకం నాకుంది' అంటూ రాసేరు. రాజశేఖరం ఇష్టపడితే ఇంకేం కావాలి? సువర్చల బూరెల బుట్టలో పడ్డట్టే! రాజశేఖరం ఆరడుగుల అందగాడు. బ్యాంకిలో ఆఫీసరు. సొంత ఇల్లు కట్టుకున్నాడు. ఇంట్లో కలర్ టి. వీ., ఫ్రిజ్ డబుల్‌కాట్ను వాటి మీద ఫోమ్ బెడ్స్... ఒకటేమిటి సమస్తమూ ఉన్నాయి. సుధ పెళ్లిలో సువర్చల కోసం ప్రయత్నించేరు. అప్పట్లో పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదన్నాడు. ఇప్పుడు సుధనీ, సురేంద్రనీ చూసేక అతడిలో మార్పు వచ్చి ఉండచ్చు. వచ్చే వుంటుంది ఈ సంబంధం కుదరాలంటే భర్త సహకారం కావాలి. కూతురి సహకారం, అల్లుడి సహకారం కావాలి. పార్వతి ఎవరిని చేసుకుంటే తనకేల? భర్తతో మంచిగానే ఉండాలని నిశ్చయించుకుంది. పార్వతి పెళ్లికి ఎంతో సంతోషించినట్లు నటించి ఆశీర్వదించాలనుకుంది!

ఆటో దిగిన తల్లిని చూస్తూనే తల్లి తండ్రుల మధ్య గొడవ జరిగిందని సుధ గ్రహించింది. అయినా అడగలేదు.

'ఎలా వున్నావే తల్లీ... ఏవి వూళ్ళు చూసేరు....' అంటూ అడిగింది మీనాక్షి సుధ చెబుతూండగానే రామచంద్రమూర్తి వచ్చేడు. చేతుల్లో వున్న వేడి సంచీ 'ఎటాచీ కేసూ' బల్ల మీద పెట్టేడు.

మీనాక్షి గబగబా వెళ్లి 'ఫ్రిజ్' లోంచి మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది.

సుధ కాఫీ ఫలహారాలు తేడానికి వెళ్లింది. మీనాక్షి ప్రసన్నవదనంతో మేనమామ ఉత్తరం చూపించింది. రామచంద్రమూర్తి ఆశ్చర్యంతో 'రాజశేఖరాన్ని సుధ పెళ్లిలోనే అడిగేంకదా.... పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదన్నాడుకద...' అన్నాడు.

'అప్పుడు చేసుకోనన్నాడు... ఇప్పుడు చేసుకుంటానంటాడేమో? అంతగా పెళ్లీ పెటాకులూ లేకుండా ఉండిపోదామనుకునేవాడు ఇల్లెందుకు కట్టుకుంటాడు? ఇంట్లో సమస్తమూ ఎందుకు అమర్చుకుంటాడు? సువర్చల సుఖపడుతుంది. అల్లుడూ మీరూ చెబితే కాదనడు....'

'అన్నలూ, వదినలూ– అక్కలూ బావలూ ఎంతగా చెప్పినా విన్నాడుకాదు... అలాంటిది మా యిద్దరివల్ల ఏమవుతుంది? అయినా నీ మాట లెందుకు కాదనాలి? నేనూ, అల్లుడూ చెబుతాం.... ఎవరికెవరు రాసిపెట్టి ఉన్నారో...'

సుధ కాఫీ ఫలహారాలు తెచ్చి తండ్రికిచ్చింది. అవి తీసుకుని గుమ్మం వైపు కూర్చుండి పోయేడు. సుధా, మీనాక్షి కబుర్లలో పడ్డారు. వాళ్ల మాటలో పార్వతి ప్రసక్తి లేదు. రామచంద్రమూర్తి తనకేం పట్టనట్లు గుమ్మంవైపు దృష్టిని సారించి కూర్చున్నాడు. సురేంద్ర వచ్చేడు. భార్యతో లోపలికి వెళ్లేడు. బట్టలు మార్చుకుని వచ్చి మామగారి పక్కన కూర్చున్నాడు.

(ఇంకా ఉంది)

